GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 354 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 16-08-2024 | పేజీలు : 4

## ఎర్రకోట పై జెండా ఎగురవేసిన ప్రధాని నరేంద్ర మోడీ



**టీ మీడియా, ఆగస్టు 15, న్యూ ఢిల్లీ:** ఎర్రకోటపై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.సాయుధ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన ప్రధాని నరేంద్ర మోడీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసారు.అనంతరం ప్రధాని జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకం. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా అభివృద్ధి పథంలో వెళ్తున్నాం. 40 కోట్ల మంది స్వాతంత్ర్యాన్ని సాధిస్తే ఇప్పుడు 140 కోట్ల మంది ఎంతైనా సాధించవచ్చు.గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు.

# "సీతారామ" ప్రజలకు ... అంకితం



- గత ప్రభుత్వం ది కమిషన్ల బాగోతం
- బైటపడుతుందని డి పి ఆర్ ఇవ్వలేదు
- పంపుహౌస్ ప్రారంభిచిన సీఎం రేవంత్ రెడ్డి
- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాజెక్టులకి అత్యధిక ప్రాధాన్యత

**టీ మీడియా,ఆగస్టు 15,భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో :** ప్రతిష్టాత్మక సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అంకితం చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద సీతారామ ఎత్తిపోత ల పథకం పంప్ హౌజ్-2 ను ముఖ్యమంత్రి స్విచ్ ఆన్ చేసి, రాజీవ్ కెనాల్ లోకి నీళ్లు వదిలారు. పైలాన్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వర రావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి గ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ,మీడియా సమావేశం లో సి ఎం మాట్లాడారు.తొలి పంప్‌హౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. పదేళ్లు అధికారంలో ఉండి అప్పటి ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదని.. కమీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని రేవంత్ ఆరోపించారు. స్వాతంత్ర దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని సీఎం అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నా. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్ళు ఇవ్వలేదు. కేసీఆర్, హరీష్ బోగస్ మాటలు చెబుతారు గనుక ఆ పార్టీ నేతలు నీళ్ళ కోసం ఆందోళన చేయలేదు. నాగార్జున సాగర్ నీళ్ళు రాకపోయినా గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టు కోసం వైరా లింక్ కెనాల్ చేపట్టాం. లింక్ కెనాల్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటపడి చేపించాం.పదేళ్లు అధికారంలో ఉండి అప్పటి ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదు. కమీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదు. మంత్రి తుమ్మలపై నమ్మకంతో నష్ట పరిహారం ఇవ్వక పోయినా లింక్ కెనాల్‌కు రైతులు భూములు ఇచ్చారు. రీ డిజైన్ పేరుతో ప్రాజెక్ట్ అంచనాలు పెంచారు. కమీషన్ల కోసం పంప్ మోటార్లు పెట్టారు. నాలుగేళ్లుగా పంప్ హౌస్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఆరు నెలలు రేయింబవళ్లు కష్టపడి పంప్ హౌస్‌లో నీరు పారేలా చేశాం. కృష్ణా జలాలు రాక పోయినా ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్ళు అందే అవకాశం ఉంది. పొరుగున ఉన్న నల్గొండ జిల్లాతో నీటి పంచాయితీ లేకుండా గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు అందిస్తాం. హరీశ్ అభినందించక పోయినా ఫర్వాలేదు కానీ అవమానించేలా మాట్లాడొద్దు. రానున్న రోజుల్లో 80, 60,40,20 శాతం పూర్తయిన ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు అన్నింటినీ త్వరితగతిన పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.ఖమ్మం జిల్లాలో సీతారామ ఎత్తిపోతల సహాప్రాజెక్టులకునిధులుకేటాయించడంతో ఇతర జిల్లాల నుంచి కూడా ప్రాజెక్టుల పూర్తికిఒత్తిడిపెరిగిందనిఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని జిల్లాల్లోని రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో వేగంగా పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.



మిగతా 4లో..

# ఉప ఎన్నికలు తధ్యం



- బిఆర్ఎస్ విజయం ఖాయం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టీ మీడియా, ఆగస్టు 15,,హైదరాబాద్ :** స్టేషన్ ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ తరఫున రాజయ్య గెలవబోతున్నారు. అలాగే, తెలంగాణలో ఒకేసారి మూడు ఉప ఎన్నికలు వస్తాయి అంటూ కామెంట్స్ చేశారు. కాగా, స్టేషన్ ఘన్‌పూర్ తాజా మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ మార్నాక రవి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు పడటం ఖాయం. స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక వస్తుంది. ఈ ఉప ఎన్నికల్లో రాజయ్య విజయం సాధించబోతున్నారు.కేసీఆర్ కూడా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. పార్టీ మారిన నేతలపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టుకు వెళ్ళాలని చూస్తున్నాం. మూడు ఉప ఎన్నికలు ఒకేసారి వచ్చేలా ఉన్నాయి. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై కేసు హైకోర్టులో నడుస్తుంది.ఇతర పార్టీల్లోకి వెళ్లిన మంచి నాయకులు మళ్ళీ తిరిగి వస్తున్నారు. 2014లో 63 సీట్లు, 2018లో 86 సీట్లు, మొన్న మనకు 39 సీట్లు వచ్చాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి, మోదీతో కలిసి లేని వాళ్ళకు ఒక్క సీటు కూడా రాలేదు. కేరళలో సీపీఎం గెలవలేదు.సీపీఎం మద్దతు తెలిపితే గెలిచింది. దేశం మొత్తం నిట్టనిలువునా చీలింది. ఏ కూటమిలో లేని వాళ్ల ఒక్క సీటు కూడా గెలవలేదు. మొన్న జరిగిన ఎన్నికల్లో మీరు మేము అందరం మోస పోయాం అని అన్నారు. కరెంట్ పోతే తొండలు, ఉడుతలు పడ్డాయని

మిగతా 4లో..

# పీసీసీ చీఫ్ ఎవరు..?

## మంత్రి పదవులు దక్కేదెవరికి...?

### ఢిల్లీకి సీఎం రేవంత్



**టీ మీడియా, ఆగస్టు 15,,హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగిసింది. ఆయన హైదరాబాద్‌లో అడుగుపెట్టగానే కాంగ్రెస్ రాజకీయం వేడెక్కుతోంది. పీసీసీతోపాటు మంత్రివర్గంలో చోటు కోసం ఆశలు పెట్టుకున్న నేతలు%ా%.. నామినేటెడ్ పదవులపై కర్చీఫ్ వేసి వెయిటింగ్‌లో ఉన్న నాయకులు సీఎం రేవంత్‌ను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. %ా%. పెండింగ్‌లో ఉన్న పదవుల భర్తీ చేసే అవకాశం ఉందనే ప్రచారమే కాంగ్రెస్‌లో హైఅలర్ట్ ప్రకటించింది.

**పదవుల కోసం ప్రదక్షిణలు..**

తెలంగాణ పీసీసీ సారథితోపాటు మంత్రివర్గం విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. స్వతంత్ర దినోత్సవ సంబరాలు ముగిసిన వెంటనే సీఎం ఢిల్లీ టూర్‌కు ప్లాన్ చేస్తున్నారు. ఈ పర్యటనలోనే పీసీసీ చీఫ్ నియామకంతోపాటు మంత్రివర్గ విస్తరణ, ఆపరేషన్ ఆకర్ష్ 2.%ఉ%, నామినేటెడ్ పోస్టుల భర్తీపై హైకమాండ్‌తో చర్చించే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో ఆశావాహుల్లో కోలాహలం మొదలైంది.

మిగతా 4లో..

## టీ మీడియా కథనానికి స్పందన

### -మట్టి తరలించిన ప్రదేశాన్ని పరిశీలించిన అధికారులు, నాయకులు..



**టీ మీడియా, ఆగస్టు 15, మహానంది:** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని తెలుగు గంగ కాలువ ఆనుకొని ఉన్న భూమిలో గ్రావెల్ అక్రమ తవ్వకాలకు అడ్డాగా మారిందని, తెలుగు గంగ కాలువకి గండి పడే అవకాశం ఉందని బుధవారం టీ మీడియా దినపత్రికలో కథనం ప్రచురితమైంది.ఈ కథనానికి అధికారులు, నాయకులు స్పందించారు. గురువారం తెలుగుగంగ జేఈఈ సౌమ్య, రాజా సుబ్బారావు, తెలుగు గంగ కాలువ ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం గాజులపల్లె తెదేపా నాయకులు మహేశ్వర్ రెడ్డి స్పందించి, జెసిబి సహాయంతో మట్టి తరలించిన ప్రదేశాన్ని చదును చేయించారు.

# పేదలకు అన్నం పెడితే పెత్తందారి ఎలా అవుతారు?



- 2019లో ఒక సైకోను తెచ్చుకున్నారు
- సీఎం చంద్రబాబు

**టీ మీడియా, ఆగస్టు 15, గుడివాడ:** అన్న క్యాంటీన్లకు విరాళాలు అందుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్న క్యాంటీన్ మళ్లీ పెడతాను అంటే శ్రీనివాస్ రాజు అనే వ్యక్తి కోటి రూపాయలు ఇచ్చారు. నారా భువనేశ్వరి కూడా కోటి రూపాయలు ఇచ్చారు అని చంద్రబాబు వెల్లడించారు. దాతలు కూడా ముందుకు వచ్చి అన్న క్యాంటీన్లకు సహకరం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మీ ఇంట్లో పెళ్లి జరిగితే కొంచెం ఖర్చు తగ్గించుకుని అన్న క్యాంటీన్ కి సహకారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు కోరారు. డిజిటల్ విరాళాలు కూడా సేకరించాలని అనుకుంటున్నట్లు వివరించారు. కృష్ణా జిల్లా గుడివాడలో సీఎం చంద్రబాబు మాట్లాడారు.రాబోయే 23 ఏళ్ళలో సంకల్పం చేసి ఉంటే ప్రపంచంలోనే అతి పెద్ద దేశం అవుతామన్నారు. 2019 నుంచి కూడా మేమే ఉండి ఉంటే ఇంకా బాగా అభివృద్ధి చేసేవాళ్ళమన్నారు చంద్రబాబు. 2019లో ఒక సైకోను తెచ్చుకున్నారని వైఎస్ జగన్ ను ఉద్దేశించి చంద్రబాబు విరుచుకుపడ్డారు. అప్పటి నుంచి బూతులే బూతులు అని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో గుడివాడ నియోజకవర్గంలో ఇలాంటి సమావేశం జరిగిందా? అని చంద్రబాబు ప్రశ్నించారు. అసెంబ్లీని గౌరవ సభగా చేసి ఎంటర్ అయ్యానని చెప్పారు.ఎక్కడైనా భూకబ్జాలు కనిపిస్తున్నాయా? రచ్చబండే నా స్టేజీ. సింపుల్ గవర్నమెంట్ ఉండాలి. నా జీవితాంతం ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరిక నిర్మూలన చేస్తా. సౌత్ ఇండియాలో జనాభా తగ్గిపోతోంది. జీరో పావర్టీ నా బాధ్యత. సంపద ఏ కొద్దిమందికో పరిమితం కాకూడదు. నేను గుడివాడ రాలేకపోయాను. ఇసుక, లిక్కర్, బియ్యం మాఫియాలతో అరాచకాల చేశారు. క్యాసినో ఆడిస్తే ఏంటిదని అడిగితే బూతులు తిట్టడం, దాడులు చేయడం చేశారు. అందుకే అసెంబ్లీలో గౌరవ సభగా మారిన తరువాతే సభకు వస్తానని చెప్పా.గత ప్రభుత్వ హయాంలో ప్రజలు నవ్వాలన్నా భయపడే వారు. జగన్ వస్తే చెట్లు కొట్టే వారు. పరదాలు కట్టే వారు. అధికారులు రెడ్ కార్పెట్ వేసే వారు. ఇప్పుడు అవన్నీ ఉన్నాయా? సామాన్యుడిగా మీ అందరికి సేవ చేయాలని సింపుల్ గవర్నెన్స్ ఉండాలని కోరుకుంటున్నా. పేదలకు కడుపు నిండా అన్నం పెడితే అదే మానసిక సంతోషాన్ని కలిగిస్తుంది. దుర్మార్గమైన కార్యక్రమాల వల్ల అన్న క్యాంటీన్లను మళ్లీ ప్రారంభించుకోవాల్సి వచ్చింది.గుడివాడలో మూడు అన్న క్యాంటీన్లను పెడుతున్నాం. ఎన్టీఆర్ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నియోజకవర్గం గుడివాడ. డొక్కా సీతమ్మ ఎంతోమంది ఆకలి తీర్చిన అన్నపూర్ణ. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తిరుమల వెళ్లిన ఎన్టీఆర్ అన్నదానానికి శ్రీకారం చుట్టారు. అరకొర సంపాదనతో జీవించే వారికి అన్న క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడతాయి. అన్న క్యాంటీన్లను మూసేయొద్దని చెప్పినా పట్టించుకోలేదు. ప్రభుత్వం పెట్టకపోయినా దాతలు పెడతారు. వారికి అవకాశం ఇవ్వాలని చెప్పినా వినలేదు. సెప్టెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తాం. సంవత్సరానికి రూ.200 కోట్లు అవుతుంది. పేదలకు అన్నం పెడితే పెత్తందారి ఎలా అవుతారు? అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు.

# రాష్ట్ర సర్వతోభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమాలు

- షెడ్యూల్డు కులాలు సహకార సంస్థ చైర్మన్ ప్రీతమ్

**టీ మీడియా, ఆగస్టు 15, వనపర్తి బ్యూరో :**



గురువారం వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రీతమ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ ఆర్.గిరిధర్, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుంది. ప్రజాప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించింది..నిరుపేదలు ప్రతి ఒక్కరికీ సొంత ఇంటికల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తోంది. ఈ పథకం కింద ఈ ఒక్క సంవత్సరంలోనే 4 లక్షల 50 వేల గృహాలు నిర్మించ తలపెట్టాం. ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుంది.నానాటికీ పెరుగుతున్న ధరల ప్రభావం పేద ప్రజల పై పడరాదన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం కింద కేవలం 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం కింద వనపర్తి జిల్లాలో 74,918 మందికి లబ్ధి చేకూరుతోంది. ఇప్పటివరకూ 37,373 మంది వినియోగదారులకు 37373 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 103.50 లక్షల సబ్సిడీ అందించింది.గృహజ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోంది. వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకూ 73,475 మందికి జీరో బిల్లులు జారీచేయడం జరిగింది. మొత్తం 1,27,295 కుటుంబాలకు ఈ పథకంతో లబ్ధి చేకూరుతోంది. ఈ పథకం కింద ఇప్పటివరకూ ప్రభుత్వం 18,94,602 రూపాయలు సబ్సిడీ అందజేసింది.దేశంలో ఎన్నడూ జరగని రీతిలో, ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకూ రైతుల రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. రెండు లక్షల రూపాయల వరకూ ఏకకాలంలో రుణం మాఫీచేయడంతో రాష్ట్రంలోని రైతాంగం నేడు పండుగ జరుపుకుంటుంది. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 41,780మంది రైతన్నలకు 28,30,45,345 రూపాయల రుణమాఫీ జరిగింది. సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాలను అరికట్టడం జరుగుతున్నది. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ బలరాం భార్య సీతమ్మ ను శాలువా, పూల దండతో సత్కరించారు. చూపరులను కనువిందు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో బాలబాలికలు తమ ఆటల ద్వారా అలరించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన అధికారులు, పోలీస్ శాఖ, వివిధ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బంది 156 మందికి ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథి చేతుల మీదుగా అందజేసారు. అనంతరం స్టాల్స్ లను సందర్శించారు. అటవీ శాఖ, విద్యా ఆరోగ్యశాఖ , గ్రామీణాభివృద్ధి శాఖ, ఉద్యాన శాఖ తదితర శాఖలు తాము చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమల పై స్టాల్ ప్రదర్శించారు.

జిల్లాలోని1042 గ్రామీణ మహిళా సంఘాల సభ్యులకు రూ. 98.92 కోట్ల బ్యాంక్ లింకేజి వడ్డీ లేని రుణాల చెక్కును అందజేసారు. మెప్మ కింద 75 మహిళా సంఘాలకు రూ.7 కోట్ల 80 లక్షల 80 వేల రూపాయల చెక్కును మహిళా సమాఖ్యకు అందజేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర నవనిర్మాణం కెసిఆర్ కే సాధ్యం

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 15, వనపర్తి బ్యూరో :**



స్వాతంత్ర సంపూర్ణ ఫలాలు అట్టడుగు స్థాయి ప్రజలకు అందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లు. తెలంగాణ రాష్ట్ర నవనిర్మాణం కె.సి.ఆర్ కే సాధ్యం అనిమాజీమంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జాతీయపతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.. కె.సి.ఆర్ వల్లనే తెలంగాణ నవ నిర్మాణం సాధ్యం అవుతుందని ఈ ప్రక్రియ కాంగ్రెస్ వల్ల సాధ్యం కాదని స్పష్టం చేశారు.కె.సి.ఆర్ ఆశయాలు సాధించడానికి బి.ఆర్.ఎస్ శ్రేణులు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, రఘుపతి రెడ్డి,సామ్య నాయక్,పద్మ వెంకటేష్,మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం,రాళ్ళ.కృష్ణయ్య, సర్దార్ ఖాన్,గంధం.పరంజ్యోతి, కౌన్సిలర్స్ బండారు.కృష్ణ,నాగన్న యాదవ్, కంచె.రవి, నాయకులుఉంగ్లమ్. తిరుమాల్, ప్రేమ్నాథ్రెడ్డి, స్టార్. రహీమ్, ధర్మానాయక్నందిమల్ల రమేష్, ఎం.డి.గౌస్, సయ్యద్. జామీల్, గులాంఖాదరా?న్, నీలస్వామి, చిట్యాల.రాము సూర్యవంశపు.గిరి, జోహేబ్హు స్సేన్, హేమంత్ముదిరాజ్మహిళానాయకులు, సాయిలీల, కవిత, గంధం.వి జయ్, వజ్రాల. రమేష్ పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 15, ముదిగొండ :**



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంకటాపురం నందు 78వ స్వాత్రంత్ర్య దినోత్సవ వేడుకలు పాఠశాల హెచ్ఎం సీహెచ్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జండా ఆవిష్కరించి, అనంతరం మాట్లాడారు. ఈ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పిల్లలు చక్కటి విద్యను అభ్యశించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మిడ్డేమీల్స్తో పాటు దాతల సహకారంతో పుస్తకాలు, వాటర్ బాటిల్స్, పెన్నులు అందిస్తునట్టు తెలిపారు. స్కూల్లో పిల్లలకు కావసిన అన్నీ సౌకర్యాలు దాతల సహకారంతో కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇంకా ఎవరైన బడిఈడు పిల్లలు ఉంటే పాఠశాలలో చేర్పించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మెన్ టి.అంజమ్మ, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, విజయ్, రమేష్, పంచాయతీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర్లు, సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మదరసాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 15, మహానంది:**



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని మదరసా ఏ హయాతుల్ ఇస్లాంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మదారసా నిర్వాహకులు అబ్దుల్ మన్నన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా త్రివర్ణ పథకాన్ని మౌలానా అబ్దుల్ మన్నన్, శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి,మౌలానా ఉమర్, రషాది, హాఫిజ్ ఫిర్దోస్,కరిముల్లా,ఎగరవేసి జాతీయ వందనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాల్ని అర్పించిన ఎందరో మహానుభావుల, త్యాగాల ఫలితంగా ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు.స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములై వీర మరణం చెందిన ముస్లింలు అదృష్టవంతులని అన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఆగస్టు15,వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన (చైర్పర్సన్ రాష్ట్ర షెడ్యూల్ కులాల కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్) ఎన్ ప్రీతమ్.తెలంగాణ రాష్ట్ర (చైర్పర్సన్ రాష్ట్ర షెడ్యూల్ కులాల కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్) శ్రీ ప్రీతం వనపర్తి నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా వచ్చిన సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వారికి బోకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్ పర్సన్ ప్రీతంకి కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, పట్టణ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ , మున్సిపల్ కౌన్సిలర్స్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్, ఐఎన్టియుసి అనుబంధాల సంఘాల నాయకులు అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు టీషర్ట్,బ్యాడ్జీల పంపిణీ చేసిన నాయకుడు

**టీ మీడియా ,ఆగస్టు 15,ఎండపల్లి:**



78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాజారాం పల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకుడు సంఘ రమేష్ యాదవ్ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు టై,బెల్టు, బ్యాడ్జీలు,టీ షర్ట్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని గ్రామానికి మంచి పేరు ప్రక్యతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలోస్థానిక ఎంపీటీసీ గాజుల మల్లేష్, రమేష్,గాజుల విజయ్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా , ఆగస్టు 15 ,పెద్ద దోర్నాల :**



పెద్దదోర్నాలలోని స్థానిక ఎస్సీ పాలెం లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నియమితులైన విద్యా కమిటీ చైర్మన్ కటికల ఇందు అధ్యక్షతన, ప్రధానోపాధ్యాయులు. బీ రామకృష్ణనాయక్, ఉపాధ్యాయిని హసీనా ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ నాయక్, ఉపాధ్యాయిని హసీనా, చైర్మన్ ఇందు జెండాను ఆవిష్కరించి జండా వందనం నిర్వహించారు, ఈ క్రమంలోవిద్యా కమిటీ చైర్మన్ విద్యా కమిటీ చైర్మన్ కటికల ఇందు ఆధ్వర్యంలో పాఠశాలకుమినరల్ వాటర్ సౌకర్యం, విద్యార్థినీ విద్యార్థులకు కానుకలు ప్రధానం చేశారు ఈ క్రమంలో, విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను, పెన్సిళ్లను, పెన్నులను బహుకరించారు, అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ పెద్దలు కటికల వెంకటయ్య, కటికల ప్రసాద్, కటికల శ్రీను, జెడి లక్ష్మయ్య, జెడి సురేష్, ఎస్సీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు,

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సతీష్ యాదవ్

**టీ మీడియా, ఆగస్టు 15, వనపర్తి బ్యూరో :**



ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో పాల్గొని ఘనంగా జెండా పండుగ జరుపుకున్న సందర్భంగా మొదటగా తిరుమల హిల్స్ లో తిరుమల మహేష్ జరిపిన జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్. అక్కడ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , తిరుమల మహేష్ జెండా ఎగరవేశారు. తరువాత 30వ వార్డులోని ఐజయ్యనగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎగురవేసిన జండా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. అక్కడ చిన్నారులకు పాఠశాల టీచర్లు, వార్డ్ మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ విద్యార్థి విద్యార్థినిలకు స్వీట్లు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే , తిరుమల హిల్స్ అధినేత తిరుమల మహేష్, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, మాజీ ఎంపీపీ కురుమయ్య, ధనలక్ష్మి, సత్యారెడ్డి, రహీం, కౌన్సిలర్స్, ఉమ్మల్ల రాములు తదితరులు పాల్గొన్నారు. 30 వ వార్డు పాఠశాలలో హెచ్ ఎం, టీచర్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా,ఆగస్ట్ 15,గోదావరిఖని :**



78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ మాల మహానాడు సంఘం గోదావరిఖని చౌరస్తా ఆఫీసులో గురువారం పతాక ఆవిష్కరణ జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం ప్రెసిడెంట్ పిట్టల వెంకటి, అధ్యక్షులు మాలెం మధు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.సీనియర్ సిటిజెన్లు,తదితర పార్టీల నాయకులు,కుల మతాలకు అతీతంగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం రామస్వామి,నూకల ముండయ్యా,ఎరుకల లింగమూర్తి,ఎరకల లక్ష్మణ్ రావు,నంది నగేష్,మద్దెల శ్రీనివాస్,కొండ కుమారు,సంకె అశోక్,నంది నరేష్,దాసరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాలను ఆవిష్కరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు

**టీ మీడియా, ఆగస్టు 15, మహానంది:**




మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 1 వద్ద 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పంచాయతీ కార్యదర్శి మమ్మద్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ చంటి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్, జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు, తెదేపా నాయకులు మహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, బిజెపి నాయకులు నాగేశ్వరరావు, తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్పూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నారన్నారుమహానంది దేవస్థానంలో ఆలయ ఏఈవోలు వెంకటేశ్వర్లు, మధు,మండల తహసీల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ రమాదేవి, మహానంది పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ ఓబులేసు ,మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఎస్ గాజులపల్లి గ్రామంలో సర్పంచ్ అస్లాం భాష, జనసేన నాయకులు మల్లికార్జున, మసీదుపురం గ్రామంలో తెదేపా నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ షిధిన్ శామ్యూల్ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి జాతీయ వందనం చేశారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు.

## పుర వీధుల్లో జాతీయ జెండా ప్రదర్శన

**టీ మీడియా, ఆగస్టు 15, వనపర్తి బ్యూరో :**



హర్ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గురువారం 77 సంవత్సరాలు నుండి 78 అడుగుతున్న సందర్భంగా వనపర్తి పట్టణం అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ 78 మీటర్ల (242 అడుగుల) జాతీయ జెండా వనపర్తి లో కాలేజీల విద్యార్థి విద్యార్థులు పెద్ద ఎత్తున కార్యకర్తలు వనపర్తిలో ర్యాలీ చేయడం జరిగింది. వనపర్తిలో బిజెపి ఒక చరిత్ర సృష్టిస్తుంది. ఇంతవరకు ఎవరి చేయని జాతీయ జెండాను పురవీధుల్లో ఘనంగా ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా దేశంలో మైనార్టీలు పెరుగుతున్న దృశ్య లవ్ జిహాద్ అని హిందూ అమ్మాయిలను పెళ్లి చేసుకొని అతి కిరాతకంగా నరికి నరికి చంపుతున్నారు. బంగ్లాదేశ్ లో మహిళల మీద జరుగుతున్న అత్యాచారాన్ని ఖండిస్తున్ననాను. ఈ పరిస్థితి భారతదేశంలోనే వస్తే మన పరిస్థితి ఏంది? ప్రశ్నించడం జరిగింది. రాబోయే పది సంవత్సరాల్లో మైనారిటీలు పెరుగుతున్నున్నారు. హిందువులు ప్రతి విషయంలో ఐక్యతగా ఉండి వారిని ఎదుర్కొనే పరిస్థితులు చేసుకోవాలి వనపర్తి పట్టణప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ జెండాను రెపరెపలాడుతుందని ప్రజల సంతోషపడుతున్నారు. వనపర్తిలో వనపర్తి మున్సిపాలిటీలో 26 వార్డులను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందని ఈ ర్యాలీలో కాలేజీ విద్యార్థులు జాతీయవాదులు మేధావులు ప్రజలు తమ దగ్గరికి వచ్చి తమ మద్దతును తెలియజేశారు. ఈ ర్యాలీలో ఎస్సీ వర్గీకరణ చేసిన నరేంద్ర మోడీకి మద్దతుగా ఎస్సీలు ఈ ర్యాలీలో మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావుస్ కాలేజీ సివి రామన్, కాలేజీ స్కాలర్స్ కాలేజీ విద్యార్థి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరెడ్డి, రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, పురుషోత్తం రెడ్డి, సీతారాములు, సుమిత్రమ్మ, అలివేలమ్మ, కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, రామన్ గౌడు, రాజశేఖర్ గౌడ్, రామ వెంకటేశ్వర రెడ్డి, వనపర్తి ప్రధాన కార్యదర్శి బిజెపి పట్టణ రాయల సాగర్, సూగురు రాము, నవీన్ కుమార్, అరవింద్, రాజనగరం రవి, పీఎం, పట్టణ మహిళా అధ్యక్షురాలు కవిత,వారణాసి కల్పన, రాధమ్మ, లక్ష్మీ, పుష్ప, పీఎం రాము శంకర్ మోహన్నాగర్ శివ వెంకటేష్, నాయుడు రవి, కృష్ణ గౌడ్, మధు మండల అధ్యక్షులు బుచ్చిబాబు, వెంకటేష్ గౌడ్, రవి నాయక్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 15, ఖమ్మం**



78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఖమ్మం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ ఆఫీసులో పతాక ఆవిష్కరణ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ గారిచే జండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో ఎందరో మహానుభావులు అసువులు బాపి మనకు స్వాతంత్రం తెచ్చారని అన్నారు. అలాగే దేశానికి యువతరం ఎంతో అవసరం ఉందని వారిని గుర్తించి ప్రభుత్వాలు వారికి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లబుచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఎన్నో గ్రామాలలో మెడికల్ క్యాంపులు పెట్టి వారిని డాక్టర్స్ చే పరీక్షింపజేసి వారికి అవసరమైన మందులు ఉచితముగా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాదినేని జనార్దన్ రావు, ఆర్. రవీంద్రరావు, సూర్య ప్రకాష్ రావు, గోవర్ధన్ రావు, కేదాసు నరసయ్య, అనాసి రాధాకృష్ణ, శ్రీహరి సత్యనారాయణ రెడ్డి, వేగినాటి లక్ష్మయ్య గజేంద్రుడు నాగేశ్వరరావు వెంకటేశ్వర చారి ఇంకా మహిళ నాయకురాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 15, వనపర్తి బ్యూరో :**



ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలలో 78 స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ప్రభాత భేరితో ప్రారంభం అయ్యాయి. విద్యార్థులు జాతీయ నాయకుల వేశధారణ ధరించి వీధులన్నీ తిరుగుతూ భారతీయ వీరులం భరతమాత బిడ్డలం శాంతి కోరు పాపలం సమత పెంచు బాలలం అనీ పాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గొంతెత్తి నినదిస్తూ ఉప్పొంగిన ఆనందంతో దేశంపై గౌరవాన్ని చాటారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఉపాధ్యాయులు వెంకటేష్ , చందన, విద్యార్థులు జాతీయ గీతం ఆలపించి జెండా వందనం చేశారు. మహనీయులు మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు మొ.న వారి త్యాగాల ఫలితంగా ఈ స్వాతంత్ర్యం పొందినం. వారి ఆశయ సాధనకు విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో గొప్ప పౌరులుగా ఎదిగి దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**టీ మీడియా, ఆగస్టు 15, వనపర్తి బ్యూరో :**



నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలం ఉప్పల్ పహాడ్, వేంకటపూరం, మాచినోనేపల్లి గ్రామంలోని గురువారం రోజు ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ సహకారంతో యువజన నాయకుడు కంకణాల నర్సిరెడ్డి కస్తూరీ ఫౌండేషన్ సభ్యులు ఆధ్వర్యంలో నోట్ బుక్స్ ,బ్యాగ్స్ , మహనీయుల చిత్ర పటాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వంగూర్ మండలం ఎస్ఐ మహేందర్ , ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు యువజన నాయకులు పాల్గొన్నారు.

## బానిసత్వం మనం మరువకూడదు

- విభాగ్ కన్వీనర్ నరేష్

**టీ మీడియా, ఆగస్టు 15, వనపర్తి బ్యూరో :**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజే సారు. వీరులకు మన సంస్కృతి, వారసత్వాలను గుర్తుచేస్తూ, స్ఫూర్తినిచ్చిన రాజగురువులు, గురువులు, ఆధ్యాత్మిక వేత్తలయిన వశిష్ఠుడు, విశ్వామిత్రుడు, సాంధీపని వంటి మహర్షులు నుండి విద్యారణ్య స్వామి, సమర్థ రామదాను, దయానంద సరస్వతి, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, స్వామి అరబిందో వరకు అనేక మంది ఈ దేశంలో జన్మించారు. వీరందరి తపస్సు, త్యాగాలు, పోరాటాలు, బలిదానాల ఫలితమే మనం నేడు అనుభవిస్తున్న స్వతంత్ర ఆధునిక భారతం. మళ్లీ భారత్ ను విశ్వగురువు చేయాలి. అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ, వనపర్తి టౌన్ సెక్రటరీ జ్ఞానేశ్వర్, ఓంమేశ్ , బంటి, రమ్య, ప్రణీత, గోపాల్, గిరిధర్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## యోధుల ఆశయాల సాధనకు పాటుపడదాం

- బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ

**టీ మీడియా, ఆగస్టు 15, వనపర్తి బ్యూరో :**



భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.త్యాగాల ఫలితమే ఈనాడు స్వేచ్ఛ స్వతంత్రాలు అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. జెండావిష్కరణ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర జిల్లా నాయకులు బి శ్రీశైలం, చిత్తారి ప్రభాకర్, ఎన్ జ్యోతి రమణ, పి అలివేలమ్మ, కదిరే మధు, ఏ రామన్ గౌడ్, కే మాధవరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సుమిత్రమ్మ, బి కుమారస్వామి, ఏ సీతారాములు, విష్ణువర్ధన్ రెడ్డి, వారణాసి కల్పన, అశ్విని రాధ, రాజశేఖర్ గౌడ్, గంధం ప్రవీణ్, కేశవ చారి, ప్రవీణ్, సూగురు లక్ష్మి, సంద వెంకటేష్, సూగురు రాములు, రాయన్న సాగర్, విజయ్ సాగర్, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, సుబ్రహ్మణ్యం, పి బాలరాజు, సూర్యవంశం శీను, మల్లికార్జున్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు స్వాతంత్ర్య దినోత్సవ కానుక

- ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ..

**టీ మీడియా, ఆగస్టు 15,హైదరాబాద్ :**
రైతులకు ఏకమొత్తంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఏదైనా దేశంలో ఉందంటే అది తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జులై 18న తెలగాణలో ప్రారంభమైన రైతు రుణమాఫీ ప్రక్రియ నేటితో ముగిసింది. 27 రోజుల్లో రైతులకు సంబంధించి 31వేల కోట్ల రూపాయలు మాఫీ చేసినట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఖమ్మం జిల్లా వైరాలో నిర్వహించిన సభలో సీఎం ఈ విషయాన్ని వెల్లడించారు. మే ఆరు 2022న వరంగల్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పైపా, పైసా లెక్కబెట్టి రుణమాఫీ చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసే బాధ్యత తనకు లభించడం తనకు దక్కిన అదృష్టమని తెలిపారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీకే సరిపోయిందని భట్టి అన్నారు. మూడో విడతలో 14.45 లక్షల మంది రైతులకు మూడో విడతలో లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు ఉన్న మొత్తం మాఫీ అయిందని ప్రభుత్వం తెలిపింది. మూడో విడతలో రుణమాఫీ కింద 18 వేల కోట్ల రూపాయల విడుదల చేస్తున్నట్టు సీఎం వెల్లడించారు.



## స్కిల్ వర్శిటీ ఛైర్మన్ గా ఆనంద్ మహీంద్రా

**టీ మీడియా, ఆగస్టు 15,హైదరాబాద్ :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్మన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. ప్రముఖ విద్యా వేత్త శ్రీనివాస సి.రాజు ఈ యూనివర్సిటీకి బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా, కో-ఛైర్మన్ హెూదాలో నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు ఏడాది పాటు పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.రాష్ట్ర యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. 17 రకాల కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి.



## ఉత్తమ సేవా పథకము అందుకున్న జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్

**టీ మీడియా, ఆగస్టు 15, వనపర్తి బ్యూరో :**
ఉత్తమ సేవా పథకము అవార్డు అందుకున్న అందుకున్న వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు ఉత్తమ సేవా పథకాలు సేవ పథకాలు ప్రశంసా పత్రాలు గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి చేతులమీదులుగా ఉత్తమ సేవలు అందించిన వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ తో పాటు చంద్రశేఖర్, చంద్రారెడ్డి, మహేష్, గీత, కర్ణాకర్ గౌడ్, సురేందర్ గౌడ్, స్వామి, సుగుణ, బీచ్ పల్లి, గోపాల్, మెహెన్ అబ్దుల్ ఖాన్, బాలయ్య, దేవేందర్, నయీముద్దీన్, కొండల్, శ్రీనివాసులు , కృష్ణా సాగర్, గౌస్ బాషా, బాలరాజు, దామోదర్ రెడ్డి, జలంధర్ రెడ్డి తో పాటు జిల్లాలోని వివిధ అధికారులకు ఉత్తమ ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.



## తహసీల్దార్ కార్యలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా ,ఆగస్టు 15,ఎండపల్లి :**
కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ కె రవికాంత్,ఆర్ఐ అన్వేష్ ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అనేక మంది అమర వీరుల త్యాగ ఫలమే నేటి స్వాతంత్ర్య దినోత్సవం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు,బుక్స్ లు అందించి నేటి బాలలే రేపటి సూర్య లు అని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికాంత్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ అన్వేష్, రెవెన్యూ సిబ్బంది నాయకులు ఎండీ ఆభి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా , ఆగస్టు 15 ,పెద్ద దోర్నాల:**
దోర్నాలమండల పరిధిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ క్రమంలోదోర్నాల పోలీసు స్టేషన్ లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..జాతీయ జెండాను ఆవిష్కరించిన.ఎస్సై అంకమ్మ రావు.స్థానిక గ్రంథాలయం,గ్రంథ పాలకులు సుబ్బారెడ్డి, పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్చిత్తూరి హారిక జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పద్మజ. జెండాను ఆవిష్కరించారు...! స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్సాలమ్మ జెండా ఆవిష్కరించారు, అనంతరం జండా వందనం కార్యక్రమం నిర్వహించారు,ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల,జెండను ఆవిష్కరించారు. అటవీ శాఖ కార్యాలయంలో అటవీ శాఖ అధికారి.విశ్వేశ్వరరావు, ఎంఈఓ ఆఫీస్ నందు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ. మస్తాన్ నాయక్ హెడ్మాస్టర్ నారాయణరెడ్డిమెయిన్ స్కూల్ హెడ్మాస్టర్ చింతకుంట్ల వెంకటయ్య జెండాను ఆవిష్కరించారు, ఈ క్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాన్ని స్మరించుకున్నారు, అనంతరం విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపించారు, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొని 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు,



## పెద్దమ్మ తల్లి గడప నిలిపిన ముదిరాజ్ లు

**టీ మీడియా ఆగస్టు 15 ఓదెల:**
పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో, ముదిరాజుల, కులదైవమైన, పెద్దమ్మ తల్లి గుడి, ద్వారం, నిలబెట్టడం జరిగింది, ఈ కార్యక్రమంలో, ముదిరాజ్ కుల అధ్యక్షులు, పిట్టల అంజయ్య, ఉపాధ్యక్షులు బండారిరామ్, కార్యదర్శి చొప్పరి సంపత్, డైరెక్టర్లు, అక్కల సుధాకర్, పిట్టల సత్యనారాయణ, రెడ్డి రాయమలు, పిట్టల సదయ్య, పల్లె కుమారస్వామి, సిరిసేటి రాజేందర్, మరియు గ్రామ పెద్దలు, రెడ్డి శ్రీనివాస్ గౌడ్, ఆల శ్రీనివాస్ రెడ్డి, వంగ శ్రీనివాస్ యాదవ్, వంగమహేష్ యాదవ్, అంబాల కొమురయ్య, శనిగరపు రమేష్, మరియు ముదిరాజ్ కులస్తులు గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



## ఆర్ఎఫ్సీఎల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 15, గోదావరిఖని ప్రతినిధి:**
78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఆర్ఎఫ్సిఎల్ సీఈఓ అలోక్ సింఘాల్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఎగురవేశారు. సంస్థ అధికారులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జండా వందనం చేశారు.ఉద్యోగుల పిల్లలు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సంస్థలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, కార్మికులకు కమాండబుల్ అవార్డ్స్ ప్రధానం చేశారు. అలోక్ సింఘాల్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి అందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.





## మహానంది క్షేత్రంలో భక్తుల రద్దీ

**టీ మీడియా, ఆగస్టు 15, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో గురువారం సెలవు దినం కావడంతో భక్తుల రద్దీతో కళ కళలాడింది. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులే కాక, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో మహానందికి తరలివచ్చారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు కోనేరులలో పుణ్య స్థానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు స్వామి అమ్మవార్ల దర్శనం, నిర్విరామంగా కొనసాగింది.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- కేఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ
- ట్రస్టు ఛైర్మన్‌ను సన్మానించిన ఉపాధ్యాయ బృందం

**టీ మీడియా, ఆగస్టు 15 ,చిన్నంబావి:**
చిన్నంబావి మండల కేంద్రంతో పాటు వెల్టూర్, గడ్డ బస్వాపూర్,అమ్మాయి పల్లి, వెలగొండ, బెక్కెం, గూడెం, కొప్పునూరు, గ్రామాల లో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెల్టూర్, గ్రామం లో నిర్వహించిన వేడుకలో కేఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్ కొత్త కళ్యాణ్ రావు, పాల్గొనగా ఆయన చేసిన సేవా కార్యక్రమాలకు గాను ఆయనను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. గడ్డ బస్వాపూర్, వేడుక లో పాల్గొన్న మాజీ సర్పంచ్ మండడి సత్యరాణి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, పంపించినటువంటి నోట్ బుక్స్, డిక్షనరీ, లను విద్యార్థులకు పంపిణీ చేశారు.అమ్మాయి పల్లి, వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కిరణ్ కుమార్ గౌడ్, కేఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపించిన నోట్ బుక్స్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. వెలగొండ గ్రామ వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ మహాదేవ గౌడ్, మాజీ సర్పంచ్ నాగరాజు,లు మంత్రి జూపల్లి కృష్ణారావు, పంపించిన డిక్షనరీ లను విద్యార్థులకు పంపిణీ చేశారు. బెక్కెం, గ్రామ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈదన్న యాదవ్, మండడి కృష్ణ,లు విద్యార్థులకు నోట్ బుక్స్, డిక్షనరీ, లను పంపిణీ చేశారు. గూడెం గ్రామ వేడుకలో పాల్గొన్న మాజీ సర్పంచ్ చక్రవర్తి సాగర్, లిటిల్ ఫౌండేషన్ వారి సహకారంతో అంగన్వాడి కేంద్రానికి వంట సామాగ్రిని అందజేశారు. అనంతరం పాఠశాల కు సౌండ్ సిస్టం ను అందజేస్తూ, విద్యార్థులకు నోట్ బుక్స్, డిక్షనరీ, పంపిణీ చేశారు. మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర వేడుకల సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు జగ్గారెడ్డి శ్రీధర్ రెడ్డి, జాతీయ జెండాను ఎగరవేశారు. కొప్పునూరు సింగిల్ విండో కార్యాలయం లో ఛైర్మన్ బగ్గారి నరసింహా రెడ్డి, జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వివిధ శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



## ఎస్‌బిఐ రుణాలు మరింత ప్రియం

### -వడ్డీ రేట్లలో 0.10 శాతం పెంపు

**టీ మీడియా, ఆగస్టు15, న్యూఢిల్లీ :**
అధిక వడ్డీ రేట్లతో ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న రుణగ్రహీతలపై స్టేట్ బ్యాంక్ మరింత భారం వేయనుంది. దేశంలో దిగ్గజ విత్త సంస్థ ఎస్‌బిఐ తాజాగా రుణాలపై వడ్డీ రేట్లను 10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో వరుసగా మూడో మాసంలోనూ వడ్డీ రేట్లు పెంచినట్లయ్యింది. తాజాగా సవరించిన వడ్డీ రేట్లు ఆగస్టు 15 నుంచి అమలులోకి వచ్చాయి. మూడేళ్ల కాలవ్యవధికి ఎస్‌బిఐ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసిఎల్ఆర్) 9.10 శాతానికి పెరిగింది. ఇంతకుముందు ఇది తొమ్మిది శాతంగా ఉంది. ఎంసిఎల్ఆర్ అనేది ఒక బ్యాంకు రుణాలపై వసూలు చేసే కనీస వడ్డీ రేటు. దీని కంటే తక్కువ వడ్డీ రేటుతో బ్యాంకులు రుణాలు ఇవ్వలేవు. ఇక ఓవర్‌నైట్ ఎంసిఎల్ఆర్‌ను 8.10 శాతం నుంచి 8.20 శాతానికి చేర్చింది. నెల, మూడు నెలల కాల వ్యవధులకు లెండింగ్ రేటు 8.45 శాతం నుంచి 8.5 శాతానికి చేర్చింది. ఆరు నెలల ఎంసిఎల్ఆర్ 8.85 శాతానికి, ఏడాది లెండింగ్ రేటు 8.85 నుంచి 8.95 శాతానికి, రెండేళ్ల ఎంసిఎల్ఆర్ 9.05 శాతానికి, మూడేళ్ల ఎంసిఎల్ఆర్ 9.1 శాతానికి పెంచుతూ ఎస్‌బిఐ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బిఐ గత జూన్ నుంచి కొన్ని టెన్యూర్‌లలో 30 బేసిస్ పాయింట్ల (0.30 శాతం) వరకు ఎంసిఎల్ఆర్‌ను పెంచింది. తాజాగా సవరించిన వడ్డీ రేట్లతో సిబిల్ స్కోర్ ఆధారంగా గృహ, వాహన, రిటైల్, వ్యక్తిగత రుణాలపై 8.50 శాతం నుంచి 9.65 శాతం వరకు రేట్లను వసూలు చేయనుంది.




## మహానంది ఎస్సైగా ఎన్. రామ్మోహన్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు15, మహానంది:**
మహానంది మండల ఎస్సైగా ఎన్. రామ్మోహన్ రెడ్డినిఉన్నతాధికారులు నియమించారు. కోవెలకుంట్ల మండలంలో రేవనూరులో పనిచేస్తుండేవారు. అయితే కొద్దిరోజుల క్రితం వెలుగోడు మండలానికి బదిలీ చేయడం జరిగింది. అక్కడ ఆయన జాయిన్ కాకుండానే మహానంది స్టేషన్ కు బదిలీ చేయడం జరిగింది. 23 మంది ఎస్సైల బదిలీల ప్రక్రియలో ఈయన మహానందికి కేటాయించడం జరిగింది.





## ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ.వేడుకలు

**టీ మీడియా , ఆగస్టు 15, పెద్ద దోర్నాల** :పెద్దదోర్నాలమండల పరిధిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ క్రమంలోదోర్నాల పోలీసు స్టేషన్ లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై అంకమ్మ రావు.స్థానిక గ్రంథాలయం,గ్రంథ పాలకులు సుబ్బారెడ్డి, పంచాయితీ కార్యాలయంలో లిసర్పంచ్ చిత్తూరి హారిక జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పద్మజ జెండాను ఆవిష్కరించారు...! స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మ జెండా ఆవిష్కరించారు, అనంతరం జండా వందనం కార్యక్రమం నిర్వహించారు,ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల,జెండను ఆవిష్కరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సావిత్రి అటవీ శాఖ కార్యాలయంలో అటవీ శాఖ అధికారి.విశ్వేశ్వరరావు, ఎంఈఓ ఆఫీస్ నందు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ. బీ మస్తాన్ నాయక్ హెడ్మాస్టర్ నారాయణరెడ్డి జెండాను ఆవిష్కరించారు మెయిన్ స్కూల్ హెడ్మాస్టర్ చింతకుంట్ల వెంకటయ్య, ఈ క్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాన్ని స్మరించుకున్నారు, అనంతరం విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపించారు, దోర్నాల మండల మహిళా సమైక్య ఆఫీస్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు అనంతరం ఆఫీస్ నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది భాజపా అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు స్టేట్ కౌన్సి ల్ నెంబర్ బొచ్చు మల్లారెడ్డి రాష్ట్ర మైనార్టీ మోర్చా స్టేట్ కౌన్సెల్. కాసిం పీరా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొని 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు



## తాసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా ఆగస్టు 15 ఓదెల:**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, జెండా ఆవిష్కరించినతాసిల్దార్,జియాకన్న, అనంతరం మాట్లాడుతూ ప్రజలందరికిస్వాతంత్రదినోత్సవశుభాకాంక్షలు,తెయజేసారు,కార్యక్రమంలో, మండల,అధికారులు,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 15, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని రాజీవ్ చౌక్ లో క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిలమల్ల గట్టయ్య జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ ఆగస్టు15 భారతీయులకి చాలా ముఖ్యమైనది,స్వాతంత్ర్య దినోత్సవం నాడు అమర వీరులందరినీ స్మరించుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటాం అని చెప్పడం జరిగింది.క్యాతనపల్లి ప్రజలందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.





మొదటి పేజీ తరువాయి...

## "సీతారామ" ప్రజలకు ...అంకితం

**మంత్రి తుమ్మల కామెంట్స్.**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హడావిడి ఉన్నా సీఎం రేవంత్ సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం కోసం వచ్చారు..గత ప్రభుత్వం 8 వేల కోట్లు ఖర్చు పెట్టారు.

పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం మా ప్రభుత్వం పట్టుదలగా చేపట్టింది.యాతాలకుంట టన్నెల్ పూర్తి చేస్తే సత్తుపల్లి ట్రంక్ పరిధిలో ఆయకట్టుకు గోదావరి జలాలు చేరతాయి ..

జూలూరుపాడు టన్నెల్ పూర్తి చేస్తే పాలేరు కు గోదావరి జలాలు.రైతు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ శ్రీ రామచంద్రుడు పాదాల వద్ద ప్రకటన చేసారు అది నిజం చేస్తూ వైరా సభ..నాగార్జున సాగర్ నీళ్ళు రాని పక్షంలో గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టుకు నీరు...తక్కువ సమయంలో 70 రోజుల్లో వైరా లింక్ కెనాల్ పూర్తి చేశాం.ఒ పక్క సాగుకు జీవంగా సాగునీళ్లు మరోపక్క రైతుకు ఊతంగా రైతు రుణమాఫీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుంది సీతారామ ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులు సకాలంలో పనిచేస్తాం

మేము నీళ్ళు చల్లు కోవడానికి రాలేదు.ప్రభుత్వం అంటే నిరంతర అభివృద్ధి ప్రక్రియ..

చిల్లర మాటల తో చేసే రాజకీయాలకు విలువ లేదు..కేసీఆర్ హరీష్ ఎందుకు నిధులు కేటాయించలేదు..

మీరు కూడా వచ్చి నీళ్ళు చల్లుకోండి.నారాజకీయ జీవిత కల సీతారామ ప్రాజెక్ట్ ..

సీఎం రేవంత్ సహకారం తో సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేస్తాంన్నారు.

**మంత్రి పొంగులేటి కామెంట్స్**

గోదావరి పరివాహక ప్రాంతం నుంచి కృష్ణా పరీవాహక ప్రాంతం కు నీళ్ళు తరలించే ప్రాజెక్ట్ కాంగ్రెస్ పేటెంట్..గత ప్రభుత్వం డీ.పీ.అర్ చూస్తే 39 శాతం పనులుచేసారు..కమీషన్ల కోసం మోటార్లు పెట్టారు..

.గత ప్రభుత్వం కుక్క గోతులు తవ్వింది... డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ తవ్వలేదు80 వేల పుస్తకాలు చదివిన పెద్దాయనకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో రిజర్వాయర్ నిర్మాణం చేయలేదు.. తన చేతుల మీద శంకుస్థాపన చేసిన రోళ్లపాడు ను గత ప్రభుత్వం లో పెద్దాయన పక్కన పెట్టారు.

మొదటి పేజీ తరువాయి...

## ఉప ఎన్నికలు తథ్యం



ప్రకటచేస్తున్నారు.ఊసరవెల్లులు ఉన్న రాష్ట్రంలో తొండలు, ఉడుతలు రావటం కామన్. 30వేల ఉద్యోగాలు ఇచ్చామని సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారు రేవంత్ రెడ్డి. యువత ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ వైఖరి చూస్తున్నారు. నిరుద్యోగులు తిరగబడుతున్నారు. రెండు లక్షల ఉద్యోగాలు కోసం ప్రశ్నిస్తున్నారు నిరుద్యుగులు.మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైంది? . జాబ్ క్యాలెండర్ కాదు.. మొన్న వాళ్ళు ఇచ్చింది జాబ్ లెస్ క్యాలెండర్. ఇప్పటి వరకు రైతుబంధు(రైతుభరోసా)కే దిక్కులేదు. రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని అన్నారు చేయలేదు.రుణమాఫీ కాలేదు.. రాహుల్ గాంధీ సభకు రాలేదు. బోనస్ ఇస్తామని చెప్పాడు. సన్న వడ్లకే అని మళ్ళీ మాట మార్చాడు రేవంత్ రెడ్డి. సన్న వడ్లకు నువ్వు ఇచ్చేది ఏంది?. ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామని అన్నాడు. రేవంత్ రెడ్డికి బంగారం షాపు వాడు తెలుసో లేదో. బస్సుల్లో అల్లం వెల్లుల్లి ఒల్చితే తప్పా అని మంత్రి సీతక్క అంటున్నారు. మేము వద్దు అనలేదు కదా. మీ ఇష్టం వచ్చిన పని చేసుకోండి అని కెటిఆర్ వ్యాఖ్యానించారు.కేసీఆర్ ఉన్నప్పుడు బస్సుల్లో ఏనాడైనా ఆడబిడ్డలు కొట్టుకున్నారా?. కేసీఆర్‌ది కుటుంబ పాలన అంటున్నారు. రేవంత్ రెడ్డి అన్నదమ్ముల కుటుంబం కనిపించటం లేదా. ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డి తమ్ముళ్ల ఫొటోలు కనిపిస్తున్నాయి అంటూ ఎద్దేవా చేశారు.త్వరలోనే పార్టీ కార్యకర్తలు, శ్రేణులకు శిక్షణ తరగతులు నిర్వహించుకుందాం. వెళ్లిన నేతల గురించి ఆలోచన వద్దు. ఎమ్మెల్సీ కవిత అన్నగా చెల్లెను కలిస్తే బీజేపీ వాళ్ళ కాళ్లు మొక్కాడని చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. మాకేం అవసరం. బీజేపీలో పార్టీని విలీనం చేసే ప్రసక్తే లేదు. ఇంకో 50ఏళ్లు పార్టీని బ్రహ్మాండంగా నడుపుకుంటాం. త్వరలోనే పార్టీ పదవులు కూడా ఇస్తాం. నియోజకవర్గాల వారీగా కేసీఆర్ కలుస్తారు. ముందు స్టేషన్ ఘన్‌పూర్ వాళ్లనే కలిపిస్తాం అంటూ కామెంట్స్ చేశారు.

మొదటి పేజీ తరువాయి...

# పీసీసీ చీఫ్ ఎవరు..?

# మంత్రి పదవులు దక్కేదెవరికి...?

## ఢిల్లీకి సీఎం రేవంత్



ఇప్పటికే మంత్రి పదవులపై కన్నేసిన పలువురు నేతలు సీఎం చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండగా, పీసీసీ చీఫ్ పదవి కోసం ఒకరిద్దరు నేతలు పైరవీలు చేస్తున్నారు.

**పీసీసీ బాధ్యతలు వేరే వాళ్లకు అప్పగించాలని సీఎం నిర్ణయం..**

ప్రస్తుతం పీసీసీ చీఫ్‌గా సీఎం రేవంత్‌రెడ్డే కొనసాగుతున్నారు. డిసెంబర్‌లో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన వెంటనే పీసీసీ చీఫ్‌గా వేరొకరిని నియమించాలని భావించారు రేవంత్‌రెడ్డి. ఐతే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రేవంత్‌రెడ్డినే కొనసాగాలని కోరింది హైకమాండ్. ఇప్పుడు ఎన్నికలు ముగియడం, రాజకీయంగా పెద్దగా హడావుడి లేకపోవడంతో పూర్తిగా పాలనా వ్యవహారాలపై ఫోకస్ చేయాలని భావిస్తున్న సీఎం%ౌ%. పీసీసీ బాధ్యతలను వేరొకరికి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం.

**ఈ ముగ్గురిలో ఒకరికి పీసీసీ బాధ్యతలు..**

ఐతే ఈ పదవి కోసం కాంగ్రెస్‌లో చాలా మంది సీనియర్లు తీవ్రంగా పోటీపడుతున్నారు. ప్రస్తుతం పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న మహేశ్‌కుమార్‌గౌడ్‌తోపాటు మాజీ ఎంపీ మధుయాష్కీ బీసీ కోటాలో పీసీసీ చీఫ్ పదవిని ఆశిస్తున్నారు. అయితే పార్టీ హైకమాండ్ మాత్రం ఎస్‌టీలకు అవకాశం ఇవ్వాలని ప్రతిపాదిస్తుందని ప్రచారం జరుగుతోంది. ఎస్‌టీలనే పీసీసీ అధ్యక్షుడిని చేయాలంటే మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్ పేర్లు పరిశీలించే అవకాశం ఉందంటున్నారు. బాలూనాయక్ మంత్రి పదవి ఆశిస్తున్నారు. కానీ, ఆయనను డిప్యూటీ స్పీకర్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి మహేశ్‌కుమార్ గౌడ్, మధు యాష్కీ లేదంటే బలరాం నాయక్ ఈ ముగ్గురిలో ఎవరో ఒకరు పీసీసీ సారథి అయ్యే అవకాశం ఉందంటున్నారు.

**మంత్రి వర్గ విస్తరణను పట్టాలెక్కించాలని సీఎం కసరత్తు..**

పీసీసీ సారథితోపాటు పెండింగ్‌లో ఉన్న మంత్రి వర్గ విస్తరణను పట్టాలెక్కించాలని సీఎం కసరత్తు చేస్తున్నట్లు చెబుతున్నారు. మంత్రివర్గంలో ఇంకా ఆరు ఖాళీలు ఉన్నాయి. కానీ, ప్రస్తుతానికి 4 ఖాళీలను భర్తీ చేయాలని సీఎం భావిస్తున్నారట%ౌ% అవసరం బట్టి మిగిలిన రెండు ఖాళీలను భర్తీ చేసే అవకాశం ఉందంటున్నారు. ప్రస్తుతం మంత్రివర్గంలో 11 మంది మంత్రులు ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం నుంచి ముగ్గురు, ఉమ్మడి నల్గొండ, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఇద్దరు చొప్పున మంత్రులు ఉన్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు అసలు ప్రాతినిధ్యం లేదు. దీంతో తాజా మంత్రివర్గ విస్తరణలో ఈ జిల్లాల నుంచి మంత్రివర్గంలోకి తీసుకోవాలని ప్రతిపాదనలు ఉన్నాయి. అదేవిధంగా సీఎం సొంత జిల్లా మహబూబ్‌నగర్ నుంచి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకాటి శ్రీహరికి బెర్త్ కన్ఫార్మ్ అయిందని టాక్ వినిపిస్తోంది.

**మిగిలిన 2 మంత్రి పదవులు ఎవరిని వరిస్తాయో?**

ముదిరాజ్‌లను మంత్రివర్గంలోకి తీసుకుంటామని ఎన్నికల సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు. అదే విధంగా పార్టీలోకి వచ్చే సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవిని ఆఫర్ చేశారు. దీంతో వాకాటి శ్రీహరి, రాజగోపాల్‌రెడ్డికి లైన్‌క్లియర్ అయినట్లేనని ప్రచారం జరుగుతోంది. ఇక మిగిలిన రెండు మంత్రి పదవులు ఎవరిని వరిస్తాయనే ఉత్కంఠ ఎక్కువవుతోంది. ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్‌సాగర్‌రావుతోపాటు గెడ్డం వివేక్ బ్రదర్స్ మంత్రి పదవిని ఆశిస్తున్నారు. వెలమ సామాజికవర్గానికి చెందిన ప్రేమ్‌సాగర్‌రావుకు పదవిపై తర్జనభర్జన సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వెలమ సామాజికవర్గానికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఉండగా, ఇంకొకరిని తీసుకోవడం సాధ్యమా? అనే ప్రశ్న తలెత్తుతోంది.

**గడ్డం బ్రదర్స్‌కు అవకాశాలు తక్కువ..!**

ఇదే సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి అండదండలతో ప్రేమ్‌సాగర్‌రావు తన ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇక గెడ్డం బ్రదర్స్ మంత్రి పదవిని ఆశిస్తున్నా%ౌ%. వారి కుటుంబానికి ఎంపీ టికెట్ ఇవ్వడం, ఎస్సీ సామాజికవర్గం నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తుండటం వల్ల గడ్డం బ్రదర్స్‌కు అవకాశాలు తక్కువే అన్న టాక్ వినిపిస్తోంది. ఇక ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సీనియర్ నేత పి.సుదర్శన్‌రెడ్డి పేరు ప్రచారంలో ఉంది.

**కాంగ్రెస్ లోకి వస్తే పదవులు..1**

మంత్రివర్గ విస్తరణలో నాలుగు ఖాళీలను భర్తీ చేసి, రెండింటిని పెండింగ్ పెట్టడం వెనుక ఆపరేషన్ ఆకర్ష్ 2.%ఉ% కారణమనే టాక్ వినిపిస్తోంది. బీఆర్ఎస్ నుంచి మరింత మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోడానికి వారికి పదవులు ఎరగా చూపించాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. కాంగ్రెస్‌లోకి వస్తే మంత్రి పదవి ఇస్తామని కొందరికి ఆఫర్ ఇవ్వడంతోపాటు మరికొందరికి క్యాబినెట్ హోదాలో నామినేటెడ్ పదవులు ఇస్తామని సీఎం ఆఫర్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగా, వీరిలో ఎవరికీ మంత్రి పదవి ఇచ్చే అవకాశాలు లేవని చెబుతున్నారు.

**ఆగస్టు 15 తర్వాత కాంగ్రెస్‌లో పదవుల పందేరం..**

ఇక కొత్తగా చేరే వారికి ఈ తరహా ఆఫర్ చేసి%ౌ%. బీఆర్ఎస్ఎల్పీ విలీనం దిశగా అడుగులు వేయాలని ప్లాన్ చేస్తోంది కాంగ్రెస్. సీఎం విదేశీ పర్యటన ముగించుకు వచ్చిన వెంటనే పార్టీ కార్యకలాపాలపై ఫోకస్ పెట్టినట్లు చెబుతున్నారు. ప్రభుత్వం తన పని తాను చేసుకుపోవాలంటే%ౌ% పార్టీ బాధ్యతల నుంచి తాను తప్పుకోవాలనేది సీఎం ఆలోచనగా చెబుతున్నారు. మొత్తానికి తిరంగా పండగ తర్వాత తెలంగాణ కాంగ్రెస్‌లో పదవుల పందేరానికి తెరలేవడం ఖాయమని అంతా చెబుతున్నారు.

# బియ్యం అక్రమ రవాణాకు

# ఆర్గానిక్ దారి

- నాన్ ఆర్గానిక్ రైస్ ఎగుమతులపై కేంద్రం నిషేధం
- ఏనాడూ దిగుమతి చేసుకోని దేశాలకు డంప్

**టీ మీడియా, ఆగస్టు15, అమరావతి :** ఆర్గానిక్ (సేంద్రీయ) బియ్యం ముసుగులో అక్రమంగా మామూలు బియ్యం (నాన్ ఆర్గానిక్) దేశం దాటుతున్నాయి. ధరల నియంత్రణకంటూ బియ్యం ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించాక ఆర్గానిక్ ఎగుమతులు భారీగా పెరగడంతో అక్రమ రవాణా సాగుతున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి. ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లో విదేశాలకు తరలిన ఆర్గానిక్ బియ్యం విదేశీ కార్పొరేట్ కంపెనీ, అదానీ గ్రూపు నిర్వహించే పోర్టుల నుంచి రవాణా కావడంతో స్కాం జరిగిందన్న సందేహాలకు బలం చేకూరుతోంది. గతంలో ఏనాడూ మన దేశం నుంచి ఆర్గానిక్ బియ్యాన్ని దిగుమతి చేసుకోని దేశాలకు తరలడంతో ఏదో జరిగిందన్న సందేహాలు ప్రముఖంగా ముందుకొస్తున్నాయి. మన రాష్ట్రంలో కాకినాడ పోర్టు నుంచి భారీగా రీసైక్లింగ్ బియ్యం ఎగుమతి అయ్యాయన్న ఆరోపణలు ఈ కాలంలోనే వెలుగులోకొచ్చాయి.

**భారీగా తరలింపు**

2024-25 ఆర్థిక సంవత్సరంలో తొలి నాలుగు మాసాల్లో భారతదేశం నుంచి ఆర్గానిక్ బియ్యం ఎగుమతులు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం కంటే ఎక్కువగా ఉన్నాయి. ఎగుమతులు పెరుగుతున్నాయనే ముడి బియ్యం, విరిగిన బియ్యం రవాణాపై కేంద్ర ప్రభుత్వం గత జులైలో నిషేధం విధించింది. ఈ నిషేధాన్ని ఆర్గానిక్ ముసుగులో కొందరు వ్యాపారులు, ప్రభుత్వం, అధికారులు కుమ్మక్కయి ఉల్లంఘించినట్లు కనిపిస్తోందని వాణిజ్య వర్గాలు చెబుతున్నాయి. నాన్‌ఆర్గానిక్ బియ్యం ఎగుమతికి ఆర్గానిక్ మార్గాన్ని అక్రమార్కులు ఎంచుకున్నారని అర్థమవుతోంది. 2023-24 సంవత్సరం మొత్తమ్మీద 1,07,727 టన్నులు ఆర్గానిక్ బియ్యం ఎగుమతి కాగా, ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లో ఎగుమతులు 1,46,585 టన్నులు. ట్రేడింగ్ వర్గాలకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ముడి బియ్యం 1,27,120 టన్నులు కాగా విరిగిన బియ్యం 8 వేల టన్నులు, మిగిలినవి ఉప్పుడు బియ్యం. ఎగుమతులను పరిశీలిస్తే రెండు ప్రధాన అంశాలు ఆసక్తికరంగా ఉన్నాయి. సరుకు ల్యాండింగ్, ఎగుమతి అత్యధికంగా జెఎన్‌పిటి (60,809 టన్నులు) ప్రభుత్వరంగం, సోనీపట్ ఇన్‌ల్యాండ్ కంటైనర్ డిపో (60,624 టన్నులు) విదేశీ కార్పొరేట్, ముంద్రా (26,049 టన్నులు) అదానీ గ్రూపు, కాండ్లా (25,100 టన్నులు) ప్రభుత్వరంగం పోర్టుల్లో నుంచి జరిగింది. అలాగే మన దేశం నుంచి వియత్నాం 22,166 టన్నులు, అంగోలా 22,100 టన్నులు, మొజాంబిక్ 16,457 టన్నులు, కెన్యా 11,801 టన్నులు ఎగుమతి అయ్యాయి. ఈ దేశాలేవీ మన దేశం నుంచి గతంలో ఆర్గానిక్ బియ్యాన్ని దిగుమతి చేసుకోలేదు. ఇండియా నుంచి ఆర్గానిక్ బియ్యం ప్రధాన కొనుగోలు దారులైన అమెరికా, నెదర్లాండ్స్ ఈ కాలంలో వరుసగా 13,626 టన్నులు, 16,457 టన్నులు కొనుగోలు చేశాయి. 'వియత్నాం, మడగస్కార్, కెన్యా, మొజాంబిక్, ఇతర ఆఫ్రికా దేశాలు, మలేషియా ఆర్గానిక్ బియ్యం సంప్రదాయ దిగుమతిదారులు కాదు. ఆఫ్రికా దేశాలు సోనా మసూరిని, ఆర్గానిక్ బియ్యాన్ని ఇంత పరిమాణంలో ఎన్నడూ దిగుమతి చేసుకోలేదు. ఆఫ్రికా దేశాలు ఆర్గానిక్ బియ్యం ధరలను భరించలేవు' అనేది వ్యాపార వర్గాల అభిప్రాయంగా ఉంది.



**ధరలు క్షీణించాయి**

గతేడాది అక్టోబర్ నుంచి ఆర్గానిక్ బియ్యం ధరలు తగ్గాయి. ముడి బియ్యంపై నిషేధం విధించిన నిరుడు జులైలో రెండింటి ధరలూ సమానంగా ఉన్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో టన్ను ధర 940 డాలర్లు ఉండగా 2024 జూన్‌లో 529 డాలర్లకు తగ్గింది. అయితే తిరిగి జులైలో పెరుగుదల ఉంది. పాకిస్తాన్, మయన్మార్ దేశాలు నాన్ ఆర్గానిక్ రైస్‌కు టన్నుకు 450 డాలర్లుగా కోట్ చేస్తున్నాయని ఢిల్లీకి చెందిన ఒక వ్యాపారి తెలిపారు. ఆర్గానిక్ బియ్యం ధర ఎక్కువ పలుకుతుంది. వాటిని టన్నుకు 500 డాలర్లకంటే తక్కువకు ఎలా అమ్ముతారని కొందరు వ్యాపారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కరోనా సమయంలో ఆర్గానిక్ రైస్ ఎగుమతులు ఊపందుకున్నాయని, 2022-23 నుంచి అవి పెరిగాయని ట్రేడర్లు చెబుతున్నారు. బియ్యం రవాణాపై కేంద్రం ఆంక్షలు విధించడంతో ఆర్గానిక్ ఎగుమతులు పెరిగాయని, కొందరు వ్యాపారులు ఆర్గానిక్ పేరిట మామూలు బియ్యం ఎగుమతికి అక్రమ దారులు వెతుక్కున్నారని తెలుస్తోంది. తృణధాన్యాల ఎగుమతులను అరికట్టడానికి ముందు ఆర్గానిక్ బియ్యం ఎగుమతుల్లో వృద్ధి 20 శాతంగా ఉంది. 2022-23, 2023-24 మధ్య ఎగుమతి పరిమాణం 71 శాతం పెరిగింది. ఇప్పుడున్న ఆర్గానిక్ బియ్యం ఎగుమతుల ధోరణిని పరిశీలిస్తే ఈ సంవత్సరం ఎగుమతులు 308 శాతం పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు తెలిపాయి. మరోవైపు అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్స్ అథారిటీ ఈ కాలంలో అధిక సంఖ్యలో ట్రాన్సాక్షన్ సర్టిఫికెట్లను (టిసి) జారీ చేసింది. టిసిలలో ఆర్గానిక్ ఉత్పత్తులు కూడా ఉన్నాయని ధ్రువీకరించాయి. 2022-23 నుంచి 2023-24 మధ్య కాలంలో టిసిల వృద్ధి రేటు 33 శాతంగా ఉంది. ఆ రెండేళ్లలో జారీ చేసిన టిసిలు 799 కాగా ఈ సంవత్సరం జులై వరకు జారీ చేసిన టిసిలు 1,325. ఏప్రిల్-జులై 2024తో పోల్చితే 66 శాతం ఎక్కువ టిసిలు జారీ అయ్యాయి. ఈ టిసిల వ్యవహారం 'అపెడా' దృష్టికి ఎందుకు రాలేదో ప్రశ్నార్థకం. కాగా ఆర్గానిక్ ఉత్పత్తులకు బ్రాండింగ్ ఇస్తామని, మార్కెటింగ్ చేస్తామని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఆర్గానిక్ పేరుచెప్పి రవాణాపై నిషేధం ఉన్న నాన్ ఆర్గానిక్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం చర్చనీయాంశమైంది.